అర్హులందరికీ ఇల్లు కట్టించాలి

వేములవాడ, అక్టోబర్ 26: వేములవాడ నియోజకవర్గంలో నివేశన స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని సూచించారు. వేములవాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇక్కడ సీపీఐ కార్యదర్శి గాజుల పోశెట్టి, మండల కార్యదర్శి శ్రీ రాముల నర్సయ్య, శ్రీనివాస్, క్రాంతి, మల్లయ్య ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాయిని శైలజ @ పమ్మనూరి శైలజ W/o.నాయిని శేఖర్ R/o.శిప్పూపూర్, వేములవాడ మం|| రాజన్న సిరిసిల్ల జిల్లా గారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లొకాలిటీలోని కోనాయిపల్లిలో సర్వేనెం. 132, ప్లాటు నెం.14 విస్తీర్ణం: 173.34 చ.గ.లలోనూతనంగా నిర్మిస్తున్న ఇల్లును పొంచెట్టి శ్రీకాంత్ S/o. చంద్రయ్య R/o. సుబ్రమన్యం నగర్ వేములవాడ గారి నుండి కొనుగోలు చేయుటకు లోను నిమిత్తము TATA CAPITAL HOUSING FINANCE LTD, కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ పొంచెట్టి శ్రీకాంత్ గారు ఇంటి ప్లాటును గుడిసె మానిక W/o. నరేష్ R/o. లింగంపేట చందుర్తి మం|| రాజన్న సిరిసిల్ల జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4710/2023 ద్వారా ఖరీదు చేసినారు.ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1201/2002 గలది పోయినదని పొంచెట్టి శ్రీకాంత్ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పైగాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో TATA CAPITAL HOUSING FI NANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రోసీడుకాగలరు.

Sd/-సాన చంద్రమోహన్, అడ్వకేట్ (TS/138/1995)
ప్లాట్ నెం.303 శ్రీసాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్ సెల్: 9666077777/9141499999

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా వుతకం సంతోష్, S/o. రాములు, R/o. బద్దిపోచమ్మ వీధి, వేములవాడ టౌన్, రాజన్న సిరిసిల్ల జిల్లా. 2) గట్టు లక్ష్మిప్రసన్న, W/o. వుతకం సంతోష్, R/o. మహాలక్ష్మి స్ట్రీట్, వేములవాడ టౌన్, రాజన్న సిరిసిల్ల జిల్లా గారలు రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్‌లోని భగవంతరావు నగర్‌లో ఇల్లు నెం. 9-4-113/2 కు చెందిన విస్తీర్ణం 190.50 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తం LIC HOUSING FINANCE LTD, కరీంనగర్ బ్రాంచి గారిని సంప్రదించినారు. లోగడ పై వారలు ఇట్టి ప్రాపర్టీని సుంకరి రాజమల్లు, S/o. మల్లయ్య, R/o. అచ్చన్నపేట గ్రామం, వేములవాడ రూరల్ మం|| గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1124/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1817/2004 గలది పోయినదని వుతకం సంతోష్, గట్టు లక్ష్మిప్రసన్న గార్లు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు గాని/పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో LIC హౌసింగ్ ఫైనాన్స్ లి|| కరీంనగర్ బ్రాంచ్‌వారు ప్రోసీడు కాగలరు.

ఇట్లు: సం/- సాన చంద్రమోహన్ అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మెగా రక్తదాన శిబిరానికి పోలీసుల వెల్లువ

- 650 సిబ్బంది బ్లడ్ డొనేట్
- కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందనలు
- ప్రశంసా పత్రాలు అందజేత

రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది, చిత్రంలో ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించగా, పోలీసులు పోటెత్తారు. 650 మంది రక్తదానం చేయగా, వారిని కలెక్టర్ అభినందించారు. ప్రశంసా పత్రాలు అందజేసి, మాట్లాడారు. దేశం కోసం, భవిష్యత్ తరాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవాలన్నారు. వారి త్యాగం వెలకట్టలేదని కొనియాడారు. అమరుల త్యాగ ఫలమే ఈ రోజు ప్రజలంతా ప్రశాంత జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రక్తదానం చేయడమనేది ఒక సామాజిక సేవా కార్యక్రమమన్నారు. క్లిష్టపరిస్థితిలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేసి ప్రాణాలు రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడాలని పిలుపు నిచ్చారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అమరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. విధి నిర్వహణే లక్ష్యంగా ప్రాణ త్యాగం చేసిన అమర వీరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరవదన్నారు. అమరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ ప్లాగ్‌డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్‌తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. తలసేమియా, డెంగ్యూ, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం ఉంటుందన్నారు. అలాంటి వారికి రక్త దానం చేసి ఆదుకోవాలని పోలీసులకు పిలుపు నిచ్చారు. ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు ఆర్ ఐలు పాల్గొన్నారు.

లోతైన విచారణ జరపండి

- హుండీ లెక్కింపులో అవకతవకలపై రాణాకు ఆలయ అధికారులు

వేములవాడ, అక్టోబర్ 26: రాజన్న ఆలయ హుండీ లెక్కింపులో అవకతవకలపై లోతైన విచారణ జరపాలని ఈవో వినోద్ రెడ్డి పోలీసులను కోరారు. రెండ్రోజుల కింద రాజన్న సన్నిధిలో జరిగిన హుండీ లెక్కింపులో కాంట్రాక్టు ఉద్యోగి విదేశీ నగదు, స్వదేశీ నగదుతో కలిపి దాదాపుగా రూ.2లక్షలు అపహరించేందుకు యత్నించడం, అధికారులు బయటికి పొక్కకుండా జాగ్రత్తపడిన ఘటనపై శనివారం నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా, ఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. లోతైన విచారణ చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం జరిగిన హుండీ లెక్కింపులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల్లోంచి తొలగించామని ఒక ప్రకటన విడుదల చేశారు. స్వామివారి ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరు ప్రయత్నించినా చట్టపరమైన చర్యలు తప్పవని లేఖలో పేర్కొన్నారు. అయితే ఆలయంలో ఇదే తరహాలో 2019లోనూ లెక్కింపు జరిగిన తర్వాత ఖాళీ సంచి కోసం వచ్చిన వ్యక్తి తిరిగి కానుకల సంచితో కలిసి వెళ్తూ పట్టుబడడం అప్పట్లో కలకలం సృష్టించింది. మరోసారి ఇదే తరహాలో కాంట్రాక్ట్ సిబ్బంది సంచిలో నగదును పెట్టి అపహరణకు యత్నించడంతో భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. దీంతో అతన్ని విధుల్లోంచి తొలగించినప్పటికీ అపహరణ ప్రయత్నంలో ఎంతమంది ఉద్యోగుల ప్రమేయం ఉందో పూర్తిస్థాయి విచారణ చేస్తేనే తెలియనున్నది. అలాగే ఈ తతంగం ఎన్నాళ్లుగా జరుగుతుందో బయటపడే అవకాశం ఉంది.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, అక్టోబర్ 26: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని ఉపాధి హామీ ఈసీ అశ్విని సూచించారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో 2024-25 పనుల ప్రణాళికలపై ప్రజలతో గ్రామసభ నిర్వహించి, మాట్లాడారు. గ్రామాల్లో రోడ్లు, తోటల పెంపకం, పశువుల షెడ్లు వంటి పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, జాబ్ కార్డు ఉన్న వారందరికీ 100రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. ఇక్కడ ఉపాధి హామీ టీఏ ధనుంజయ్, కార్యదర్శి రాందాస్, నాయకులు గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్, యాదయ్య, గంగాధర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

వేములవాడ, అక్టోబర్ 26: రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని పీఆర్టీయూ తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి కే హరేందర్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానించాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950కి సవరణలు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పరిశ్రమలకు అనుమతుల్లో జాప్యం వద్దు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- డీఎపీసీ-టీఎస్ ఐ పాస్, టీ ప్రైడ్‌పై సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, అక్టోబర్ 26: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల విషయంలో జాప్యం చేయొద్దని, సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో డీఎపీసీ- టీఎస్ ఐ-పాస్, టీ ప్రైడ్‌పై సమీక్షించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటిదాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఏఏ కారణాలతో నిలిచిపోయాయో..? ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. డీఎపీసీ-టీఎస్ ఐ-పాస్ కింద పీసీబీ -2, సెస్, ఫ్యాక్టరీస్, నీటి పారుదల శాఖ వద్ద ఒక్కో అప్లికేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి జీఎం ఇండస్ట్రీస్ గణేశ్ రాం తీసుకెళ్లారు. అలాగే టీ ప్రైడ్ కింద ఎస్సీలకు 21, ఎస్టీలకు 19, దివ్యాంగులకు ఒకటి, పావలా వడ్డీ కింద 2 యూనిట్స్ మంజూరయ్యాయని చెప్పారు. సమావేశంలో ఇండస్ట్రీస్ ఏడీ భారతి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, డీటీసీపీఓ అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డీటీడీఓ జనార్ధన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పటాకుల షాపుల కోసం పోటాపోటీ

- గిరాకీ ఉండే మొదటి ఐదు, చివరి ఐదు దుకాణాల కోసం పైరవీలు

వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్డీవో రాజేశ్వర్

వేములవాడ, అక్టోబర్ 26: దీపావళి సందర్భంగా వేములవాడ పట్టణంలో పటాకుల షాపులలో ప్రధానమైన నంబర్ల కోసం పోటాపోటీ నెలకొన్నది. కొన్నేండ్లుగా దుకాణాల లైసెన్స్ కోసం వ్యాపారులు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకుంటుండగా, అధికారులు అర్జీలు వచ్చినయి వచ్చినట్టే సీరియల్‌గా నంబర్లు కేటాయిస్తూ వస్తున్నారు. ఈ సారి 35మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ షాపులలో ప్రధానంగా గిరాకీ ఎక్కువగా అయ్యే ఒకటి నుంచి 5 నంబర్‌గల దుకాణాలతోపాటు చివరి ఐదు దుకాణాలు తమకంటే తమకే కావాలని వ్యాపారులు పోటీ పడుతున్నారు. రాజకీయ నాయకులతో ఫైరవీలు కూడా చేస్తున్నారు. తమ పరిచయాలను బట్టి లోకల్ లీడర్ల నుంచి మొదలు కొని కేంద్రమంత్రితో 'పలానా వ్యక్తికి పలానా నంబర్ కేటాయించండి' అని ఒత్తిడి రావడం తీసుకువస్తుండడం అధికారులకు తలవొప్పిగా మారింది. దీంతో ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ మహేశ్ ఒక నిర్ణయానికి వచ్చారు. క్రమ పద్ధతిలో లేదా డ్రా పద్ధతిలో దుకాణాలకు నంబర్లు కేటాయిస్తామని వ్యాపారాలకు తేల్చి చెప్పారు.

పది నెలల్లోనే ఆగం చేస్తున్నరు

- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం
- కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ సీనియర్ నేత మధు ఫైర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత మాట్ల మధు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 26: స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ప్రజలను ఆగం చేస్తున్నదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాట్ల మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తంగళ్లపల్లి మండలకేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలపై రెండ్రోజుల కింద తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేటీఆర్‌ను విమర్శించేస్థాయి గల్లీ స్థాయి చోటా మోటా లీడర్లకు లేదన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధికి రెట్టింపు చేసి విమర్శలు చేస్తే బాగుంటుందని హితవుపలికారు. ఎవరో మెప్పు పొందాలని ఆధారం లేని ఆరోపణలు చేస్తూ నామినేటెడ్ పదవుల కోసం అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్ల పద్మశాలీలపై ప్రేమ ఉంటే యారన్ డిపోను సిరిసిల్లకు ఎందుకు కేటాయించలేదో చెప్పాలని ప్రశ్నించారు. కేటీఆర్‌ను తిట్టడమే పనిగా 'డేరా బాబా లా' ఆది శ్రీనివాస్ మాట్లాడడం మానుకోవాలన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఫొటోలకు ఫోజులిచ్చుడు మానుకొని ప్రజలను ఆదుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు సంయమనం, సమన్వయంతో ఉండాలని, రెచ్చగొట్టే మాటలు మాట్లాడవద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టోనీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఆదిలాబాద్ రైతు బహిరంగ సభలో కేటీఆర్‌కు రైతులు బ్రహ్మరథం పట్టడాన్ని చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుత కాంగ్రెస్‌పాలనలో నీళ్లు, కరంటు, రైతు భరోసా లేక ఆగమైతున్నారని, రైతులకు ఇచ్చిన ఇప్పటికైనా అమలు చేయాలని సూచించారు. ఇక్కడ కొయ్యెడ రమేశ్, గుండు ప్రేమ్‌కుమార్, నక్క కొమురయ్య, చెన్నమనేని రాజేశ్వర్‌రావు, గుగ్గిల్ల నరహరి, సుంకటి రమేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌ల జేఏసీ నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 26: పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నది. శనివారం దీక్ష శిబిరంలో జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ పాల్గొని మాట్లాడారు. ఎంబీ రికార్డు చేసి ఉన్న సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. రిలే దీక్ష చేపట్టి తొమ్మిది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 28 తరువాత చేపట్టబోయే నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బహుజన సేన ఆర్గనైజేషన్, జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జిలతో నిరసన

నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్న వార్డు ఆఫీసర్లు

వేములవాడ, అక్టోబర్ 26: వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ జయరాములుపై జరిగిన దాడికి నిరసనగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు ఆఫీసర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మల్లారం అర్జున్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, విధుల్లో ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు అధికారులు ఆంజనేయులు, పర్శరామ్, వేణు, సుధీర్, రహీం, రాజేందర్, రాజేశ్, మంజుల, అంజమ్మ, లావణ్య, దేవేందర్, రేష్మ, స్వప్న, మేఘమాల, చంద్రకళ , లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్ చెల్లించాలని ఆందోళన

ఎల్లారెడ్డిపేట: తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గంభీరావుపేట/ ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 26: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో తహసీల్దారు కార్యాలయాల ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులు ధర్నా చేశారు. గంభీరావుపేటలో కేజీ టూ పీజీ విద్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం దాకా భారీ ర్యాలీ తీసి, ఆందోళనకు దిగారు. అనంతరం తాసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గుండెల్లి కల్యాణ్‌కుమార్, విద్యార్థులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

కోనరావుపేట, అక్టోబర్ 26: ఉత్తమ ఫలితాలు సాధనకు అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి బోధన తీరును పరిశీలించి, విద్యార్థులను నేరుగా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అధ్యాపకుల హాజరు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించేలా ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కేదరేశ్వర్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ విరమణ పొంది కార్యాలయాలకు వచ్చే పింఛన్‌దారులకు మెరుగైన సేవలందించాలని జిల్లా ట్రెజరీ అధికారి నీరజ ఉద్యోగులకు సూచించారు. శనివారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరి పట్ల స్నేహపూరితంగా వ్యవహరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉద్యోగులపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బోయినపల్లి, అక్టోబర్ 26: మల్కాపూర్, కోరెం, దుండ్రపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీసీ చైర్మన్ కిషన్‌రెడ్డి ప్రారంభించారు. రైతులందరూ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు, పీఏసీసీ సిబ్బంది ఉన్నారు.

రాజన్న ఆలయ రిటైర్డ్ పర్యవేక్షకుడి మృతి

వేములవాడ, అక్టోబర్ 26: రాజన్న ఆలయ రిటైర్డ్ పర్యవేక్షకుడు వెలిచాల రామచందర్ రావు (65) మృతి చెందారు. ఐతుపల్లి గ్రామానికి చెందిన రామచందర్ రాజన్న ఆలయంలో టైపిస్ట్‌గా ఉద్యోగంలో చేరి విరమణ పొందారు. కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. శనివారం వేములవాడలో అంతక్రియలు నిర్వహించారు. రామచంద్‌రావుకు భార్య శైలజ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఆయన మృతిపై రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు నుగూరి ప్రకాశం, సంస్కృత పాఠశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రకాశ్, భక్తార్, అనిత, నాగజ్యోతి, నాగరాజు, శ్రీకాంత్ శర్మ, రవి తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

అనారోగ్యంతో యువ రైతు..

వేములవాడ రూరల్, అక్టోబర్ 26: చెక్కపల్లి గ్రామానికి చెందిన యువ రైతు అడ్డిక శ్రీనివాస్‌రెడ్డి (38) మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. వారం రోజుల నుంచి తీవ్ర జ్వరం రాగా, ఆర్ఎంపీలతో వైద్యం చేయించుకున్నాడు. రక్త కణాలు తగ్గడంతో కరీంనగర్‌లో ఓ ప్రైవేటు దవాఖానలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందాడు. శ్రీనివాస్‌రెడ్డికి భార్య ఉన్నారు.

ఆది శ్రీనివాస్‌కు పద్మశాలీల వినతి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 26: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన 80 మంది పద్మశాలీలు కాంగ్రెస్ నేత గడ్డం మధుకర్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని, తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరగా, వర్క్ టూ ఓనర్ పథకం వర్తించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు పద్మశాలీలు తెలిపారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

ముస్తాబాద్ అక్టోబర్ 26: ముస్తాబాద్ మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై మండల